అలా ఎదురు చూస్తున్న వారి బర్త్‌డే వచ్చింది. షుమారు పదిహేను రోజుల ముందుగా మదర్ పర్మిషన్ కోసం ఆశ్రమానికి లెటర్ వ్రాశాము.మదర్ పర్మిషన్ తీసుకు పంపిస్తాము పర్మిషన్ వచ్చేకమీరు రాకుండ వుంటె బాగుండదు అని వారు రిపె యిచ్చారు. లోగడ నాకు పరిచయస్తులొకరు వారు బర్త్‌డేకి మదర్ దర్శనం చేసుకు ఆశీర్వాదం పొందాలని అభిలషించారు. నేను ఆశ్రమవాసులకు వ్రాయగా వారు మదర్ పర్మిషన్ ఇచ్చారు. రమ్మని వ్రాశారు. కాని వారు వీలుపడక వెళ్ళలేదు. సరిగదా ఒక జాబుకూడవ్రాయ లేదట. వారా విషయం గుర్తు జేస్తూ పర్మిషన్ తీసుకు పంపిస్తాము నిర్లక్ష్యం చేయక తప్పకరండి అనివ్రాశారు. మా వారు ఆ రోజున వారికి ఆఫీసు వర్కింగ్ డే అయినా శలవు పెట్టి మదర్ దర్శనానికి వెళ్ళాలని తీర్మానించుకున్నారు. బర్త్‌డే దగ్గరవుతున్న కొద్దీ ప్రతిరోజు పోస్టులో పర్మిషన్ లెటర్‌కోసంఎదురు చూస్తున్నాం కాని ఎంతకీ ఆ లెటర్ రాలేదు. కారణం అర్థం కావటంలేదు. ఇక రేపు బర్త్‌డే అనగా ఆ సాయంత్రం పోస్టు కూడా చూచి లెటర్ రానందుకు చాలా నిరుత్సాహం చెందాము. ఆ రాత్రి మావారు "ఏ కారణం చేతనైనా వారు వ్రాసిన రిప్లై లెటర్ మనకు చేరకపోవచ్చు.లేదా మనకు జాబు వ్రాయవలసిన వారక్కడ సమయానికి లేకపోవచ్చు. ఏమైనా మనం ఫలానా రోజు బర్త్‌డే అని వ్రాసియున్నాము. కాబట్టి "ఛేక్స్ ఛాన్స్"రేపుదయం బయల్దేరి వెళ్దాం" అన్నారు. మరొకరు కూడా అదే సలహా యిచ్చారు, సరే మర్నాడు బయల్దేరి వెళ్ళాము. ఆశ్రమ వాసులకు విషయం వివరించాము.తమాషా ఏమంటె ఆ రోజు బుధవారం అయింది. మదర్ దర్శన మిచ్చే రోజు కాదు. కాబట్టి మర్నాటికి పర్మిషన్ యిచ్చారు కాని మా వారికి అతి ముఖ్యమైన ఆఫీసు పనులుండటం వల్ల మరునాడు ఉండటానికి వీలుపడనందున చాలా ఆలోచించి చివరకు "వర్క్ ఈజ్ ప్రేయర్", స్వధర్మానుష్ఠానమే పరమ ధర్మము అని నిశ్చయించుకుని మర్నాటి ప్రోగ్రాం కేన్సిల్ చేయించారు. మరొకరోజు దర్శనానికి అనుమతియు మదర్‌వద్ద నుండి పూరేకుల ప్రసాదం తెచ్చిచ్చారు ఆశ్రమవాసులు. పాండిచ్చేరిలో ప్రస్తుతం అరవిందాశ్రమం ఉన్న ప్రదేశంలో పూర్వం అగస్త్య మహర్షి ఆశ్రమం వేదపాఠశాలవుండేదని చరిత్రకారులు. భూగర్భపరిశోధకులు పరిశోధించి చెప్పారట. మావారి బర్త్‌డేన ఇతర దేవాలయాల బదులు ఆ పవిత్ర స్థలానికి వచ్చామనే తృప్తితో సాయంత్రం వరకు అక్కడే గడిపి వచ్చాము.

తరువాత మరొక ఆదివారము ఆశ్రమవాసులు అతిశ్రద్ధగా జాబు, టెలిగ్రాం ద్వారా మదర్ పర్మిషన్ నక్షత్రం కూడా కలిపి వచ్చింది. మా ఫ్రండ్స్ మేము